ఇంజినీరింగ్ కాలేజీల్లో మళ్లీ తనిఖీలు!

- కమిటీ వేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు!
- ఫీజుబకాయిలపై ప్రైవేట్ కాలేజీల పోరుబాట
- నోరు మూయించేందుకు తనిఖీల బెదిరింపు
- మండిపడుతున్న కాలేజీల యాజమాన్యాలు

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో సర్కారు తనిఖీలు చేయించనున్నదా? ఇందుకోసం సబ్‌కమిటీని నియమించనున్నదా? అంటే.. ప్రభుత్వవర్గాల నుంచి అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. ప్రభుత్వం ప్రొఫెషనల్ కాలేజీలకు దాదాపు రూ.8వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి పడింది. బకాయిలు చెల్లించేలా ఆదేశించాలంటూ ఐదు కాలేజీల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. మరో వంద కాలేజీలు న్యాయపోరాటానికి సిద్ధమైనట్టు తెలుస్తున్నది. కాలేజీల యజమానులు ఫెడరేషన్‌గా ఏర్పడి, 4 డిమాండ్లను సర్కారు ముందుంచారు. బకాయిలను విడుదల చేయకపోతే పోరాబాట తప్పదని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో తమ నోరు మూయించేందుకేనని తనిఖీల పేరుతో ప్రభుత్వం బెదిరిస్తున్నదని కాలేజీల యజమానులు మండిపడుతున్నారు.

నాడు.. నేడు కాంగ్రెస్ దాడులు

2025-28 బ్లాక్ పీరియడ్‌లో ఫీజుల సవరణకు సర్కారు ఇటీవలే బ్రేకులు వేసింది. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటర్ కమిటీ (టీఏఎఫ్‌ఆర్సీ) ప్రతిపాదనలను పక్కనపెట్టింది. ఈ తరుణంలోనే తనిఖీలు చేయించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది. తనిఖీల్లో భాగంగా కాలేజీల డాక్యుమెంట్లు, ఆడిట్ రిపోర్టులు పరిశీలిస్తారని సమాచారం. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్‌కుమార్‌రెడ్డి సర్కారు ఫీజు బకాయిలు అడిగితే టాస్క్‌ఫోర్స్ దాడులు చేయించింది. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ సర్కారే బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తున్నదని యజమానులు మండిపడుతున్నారు.

కౌన్సెలింగ్‌కు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

కాలేజీలు ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌ను ప్రారంభించుకోవాలని సర్కారు ఆదేశించింది. వెబ్‌కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేయాలని సూచించింది. టీఏఎఫ్‌ఆర్సీ సమావేశంలో ఈ ఏడాది ఫీజులను పెంచొద్దని సంకేతాలిచ్చిన విషయం తెలిసిందే. దీంతో 2025- 26 విద్యాసంవత్సరంలో పాత ఫీజులేనని తేలింది. ఈ నేపథ్యంలోనే కౌన్సెలింగ్‌పై ఉన్నత విద్యామండలి వర్గాలు సర్కారు నుంచి స్పష్టత కోరాయి. పాత ఫీజుల ప్రకారమే కౌన్సెలింగ్ నిర్వహణకు ప్రభుత్వం అనుమతిచ్చింది. రెండు, మూడు రోజుల్లో ఎప్‌సెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేయాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది.

న్యాయపోరాటం చేస్తాం

ప్రభుత్వం ఇంజినీరింగ్ ఫీజులను సవరించకపోవడంపై న్యాయపోరాటం చేస్తాం. మూడేండ్లకోసారి ఫీజులు పెంచాలని ఉత్తర్వులు చెప్తున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన జీవోను ప్రభుత్వమే అమలు చేయకపోతే ఎలా? ఫీజులు పెంచే ఆలోచన లేనప్పుడు టీఏఎఫ్‌ఆర్సీ ద్వారా నోటిఫికేషన్ ఎందుకు ఇచ్చారు? మా నుంచి ప్రతిపాదనలు ఎలా స్వీకరించారు? మా నుంచి ఫీజులు ఎందుకు కట్టించుకున్నారు? అసాధారణంగా ఫీజులు పెంచిన కాలేజీలను పక్కనపెట్టి, మిగతా కాలేజీల ఫీజులు ఖరారు చేయవచ్చు కదా! కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

-ప్రైవేటు కాలేజీల యజమానులు

ద్విచక్ర వాహనానికి ఏబీఎస్ తప్పనిసరి

బైక్‌పై ఇద్దరూ హెల్మెట్ పెట్టుకోవాల్సిందే

కేంద్రప్రభుత్వం నిర్ణయం.. 2026 జనవరి 1 నుంచి అమలు

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. టూవీలర్లకు యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టం(ఏబీఎస్) తప్పనిసరిగా ఉండాలని, ప్రయాణికులిద్దరూ హెల్మెట్ ధరించాలని స్పష్టంచేసింది. ప్రస్తుతం 150 సీసీ కంటే ఎక్కువ గల వాహనాలకు ఏబీఎస్ అమల్లో ఉంది. దీనిని ప్రారంభస్థాయి బైక్స్‌కు కూడా వర్తింపచేయాలని నిర్ణయించింది. ఈ రెండు నిబంధనలు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి తీసుకొచ్చేలా కేంద్ర రవాణాశాఖ త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనుందని అధికారులు చెప్తున్నారు. దేశవ్యాప్తంగా 75 శాతం వాహనాలు ఎంట్రీవెవల్ మాడళ్లే ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. 2022 లెక్కల ప్రకారం 20 శాతం రోడ్డుప్రమాదాలు బైకుల కారణంగానే జరుగుతున్నాయని చెప్తున్నారు. టూవీలర్లకు ఏబీఎస్, రెండు హెల్మెట్ల నిబంధనలు తీసుకొస్తే వాహనదారులను ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చని వివరిస్తున్నారు. సడన్ బ్రేక్ వేసినప్పుడు వాహనాలు అదుపుతప్పకుండా ఏబీఎస్ ఉపయోగపడుతుంది. ఈ సౌలభ్యం వాహనాలకు అమర్చడం వల్ల ఉత్పత్తి వ్యయం పెరిగి, వాహనధరలు రూ.2500 నుంచి రూ.5వేల వరకు పెరుగుతాయని మార్కెట్‌వర్గాలు చెప్తున్నాయి.

ఆర్టీఏలో కమాండ్ కంట్రోల్ సెంటర్

ట్రాకింగ్‌తో నిఘా చట్రంలోకి వాహనాలు

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ, ప్రైవేటు రవాణా వ్యవస్థలో వాహనాల కదలికలను పసిగట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్టీఏ తెలిపింది. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ కమిషనర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు చెప్పారు. 'వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ వ్యవస్థ' ద్వారా వాహనాల కదలికలను పర్యవేక్షిస్తామని చెప్పారు. ఈ మేరకు వాహనాలన్నీ జీపీఎస్‌ను అమర్చుకునేలా చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. పాత వాహనాలకు కూడా జీపీఎస్ అమర్చేందుకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

సీట్లు ఎక్కువ.. క్వాలిపై తక్కువ

ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు ఏటేటా తగ్గుతున్న డిమాండ్

1,660 సీట్లకు క్వాలిపై అయ్యింది 1,252 మందే..

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ) : సాధారణంగా ఏ ప్రొఫెషనల్ కోర్సు తీసుకున్నా.. సీట్లు తక్కువగా ఉండి క్వాలిపై అయినవారు ఎక్కువగా ఉంటారు. కానీ, బ్యాచ్‌లర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(బీపీఈడీ) కోర్సు మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నది. ఈ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన ఎంట్రెన్స్‌లో ఉన్న సీట్ల కంటే తక్కువ సంఖ్యలో అభ్యర్థులు క్వాలిపై అయ్యారు. దీంతో కౌన్సెలింగ్‌లో పాల్గొన్నవారందరికీ సీట్లు దక్కనున్నాయి. కొన్ని సీట్లు మిగలనున్నాయి. రాష్ట్రంలో 16 బీపీఈడీ కాలేజీలుండగా వీటిల్లో 1,660 సీట్లు ఉన్నాయి. ఈ సారి ప్రవేశ పరీక్షలో 1,252 మంది మాత్రమే క్వాలిపై అయ్యారు. దీంతో 408 సీట్లు మిగలనున్నాయి. ఇక డిప్లొమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులో మూడు కాలేజీల్లో 300 సీట్లు ఉండగా, ఈ సారి 426 మంది క్వాలిపై అయ్యారు. దీంతో ఈ ఒక్క కోర్సులో మాత్రం సీట్లు తక్కువ.. క్వాలిపై అయిన వారు ఎక్కువ ఉన్నారు.

ఉద్యోగంలో చేరిన 8 నెలలకు జీతాలపై స్పష్టత

డీఎస్సీ-2024 టీచర్ల వేతనాల చెల్లింపు తేదీపై క్లారిటీ • అక్టోబర్ 10గా ఖరారు చేస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ) : డీఎస్సీ-2024 టీచర్లకు వేతనాల చెల్లింపుపై సర్కారు ఎట్టకేలకు క్లారిటీ ఇచ్చింది. టీచర్లంతా ఉద్యోగంలో చేరిన ఎనిమిది నెలలకు స్పష్టత ఇచ్చింది. కొత్త టీచర్లకు 2024 అక్టోబర్ 10 నుంచే వేతనాలివ్వాలని ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. డీఎస్సీ-24 టీచర్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా 10వేలకుపైగా టీచర్లను సర్కారు నియమించింది. కొత్త టీచర్లందరికి 2024 అక్టోబర్ 10న అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చి, వారం రోజులకు పోస్టింగ్స్ ఇచ్చారు. కొంత మంది టీచర్లు అక్టోబర్ 15న, మరికొందరు అక్టోబర్ 17న పాఠశాలల్లో చేరారు. విద్యాశాఖ మాత్రం అక్టోబర్ 10 నుంచే వేతనాలిస్తామన్నది. అయితే పనిచేయని కాలానికి వేతనాలు ఎలా ఇవ్వడమన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. పైగా కొత్త టీచర్లకు పోస్టింగ్ ఇచ్చిన స్థానాల్లో అప్పటికే కొందరు టీచర్లు పనిచేస్తున్నారు. దీంతో ఒకే పోస్టుకు రెండు జీతాలు చెల్లించాల్సిన సమస్య తలెత్తింది. 2024 అక్టోబర్ 10తో నియామక ఉత్తర్వులిచ్చినా.. అక్టోబర్ 16 నుంచే వేతనాలు చెల్లించారు. నియామక ఉత్తర్వుల్లో ఒక తేదీ ఉండటం, జీతాలు మరో తేదీ నుంచి చెల్లించడంతో గందరగోళం నెలకొన్నది. ఇదే విషయంపై విద్యాశాఖ ఆర్థికశాఖ నుంచి స్పష్టత కోరింది. అప్పటి నుంచి నాన్చుతూ వచ్చిన ఆర్థికశాఖ తాజాగా అక్టోబర్ 10 నుంచి వేతనాల బిల్లులకు ఎట్టకేలకు అనుమతి ఇచ్చింది. అయితే 2024 అక్టోబర్ 10 నుంచి 16 మధ్య కాలానికి వేతనాన్ని చెల్లించాల్సి ఉంది. ఇందుకు సప్లిమెంటరీ బిల్లులు సమర్పించాల్సి ఉంటుందని అధికారులు అంటున్నారు. ఈ ఉత్తర్వుల విడుదలపై టీఎస్ యూటీఎఫ్ హర్షం వ్యక్తంచేసింది.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- కొత్త స్పెషల్ కమిషనర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి
- అక్రెడిటేషన్లు, హెల్త్‌కార్డులపై దృష్టి సారించాలని డిమాండ్

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సమాచార భవన్‌లో కొత్త స్పెషల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ అధికారి సీహెచ్ ప్రియాంకను ఫెడరేషన్ బృందం కలిసి వినతిపత్రం అందజేసింది. తక్షణమే అక్రెడిటేషన్లు ఇవ్వాలని, కొత్త ఆరోగ్య విధానాన్ని తీసుకురావాలని కోరింది. ఇండ్లస్థలాలు, అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు, మహిళా జర్నలిస్టుల సమస్యలు, వేజ్‌బోర్డు అమలు, ప్రత్యేక రక్షణ చట్టం, రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకం, మీడియా అకాడమీ శిక్షణా తరగతులు, మీడియా కమిషన్ తదితర అంశాలను స్పెషల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అక్రెడిటేషన్లకు నాలుగోసారి స్టిక్కర్లు వేయబోతున్నారని, ఇది సరికాదని తెలిపారు. ఆరోగ్య సమస్యలతో పాత్రికేయులు అనేక కష్టాలు అనుభవిస్తున్నారని, ఉద్యోగుల కోసం కొత్తగా తెచ్చే ఆరోగ్య పథకాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని కోరారు. మీడియా అకాడమీ జర్నలిస్టులకు ఇచ్చే శిక్షణాతరగతుల్లో వివక్ష చూపిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న పెన్షన్ పథకాన్ని రిటైరైన జర్నలిస్టులకు తెలంగాణలో కూడా అమలుచేయాలని కోరారు. రాత్రిపూట మహిళా జర్నలిస్టులకు పనిచేసే చోట నుంచి రవాణా సౌకర్యం కల్పించేలా ఆయా సంస్థలపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తిచేశారు. మీడియాతో పాటు జర్నలిస్టుల పరిస్థితులను అధ్యయనం చేసి పరిష్కరించేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ముందుగా రుణం చెల్లిస్తే అదనపు వసూళ్లా?

ఎగవేతదారులను మాత్రం కట్టడి చేయలేరు • బ్యాంకుల తీరుపై హైకోర్టు వ్యాఖ్యలు

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): తీసుకున్న రుణాన్ని గడువులోగా చెల్లించినా అదనపు వసూళ్లు చేసిన బ్యాంకుల తీరుపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని వేల కోట్లు ఎగవేసే వారిని కట్టడి చేయలేని బ్యాంకులు.. సజావుగా రుణం చెల్లించేవాళ్ల నుంచి అదనపు వసూళ్లు చేయడం ఏమిటని ప్రశ్నించింది. ఎగవేతదారులపై చర్యలు తీసుకోలేని బ్యాంకు అధికారుల వల్ల ఆ ప్రభావం సాధారణ, మధ్యతరగతి ప్రజలపై పడుతున్నదని వ్యాఖ్యానించింది. మధ్యతరగతి ప్రజలు రుణాలు తీసుకునేప్పుడు చార్జీల భారాన్ని మోపుతున్నారని, చెల్లింపులు ఆలస్యమైతే జరిమానాల పేరుతో వారి ఖాతాల నుంచి జప్తు చేస్తున్నాయని తప్పుబట్టింది. సనత్‌నగర్ ఎస్‌బీఐ బ్రాంచిలో తీసుకున్న రుణాన్ని ముందస్తు చెల్లింపులు చేసిన తమకు సమాచారం ఇవ్వకుండానే చార్జీలను మినహాయింపు చేయడాన్ని సవాల్ చేస్తూ ఉత్తమ్ ధాటు అండ్ ఇస్పాట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి శుక్రవారం విచారణ జరిపారు. తీసుకున్న రుణాన్ని ముందుగా చెల్లించినా.. తమ ఖాతా నుంచి రూ.1.16 కోట్లను బ్యాంక్ మినహాయించుకున్నదని సంస్థ తరపు న్యాయవాది చెప్పారు. ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా బ్యాంకు చర్య ఉన్నదని, ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించేలా ఆదేశాలివ్వాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ ముందుగా రుణం చెల్లిస్తే మినహాయింపు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఆర్‌బీఐ వాదనల నిమిత్తం విచారణను వాయిదా వేశారు.

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట సమీపంలోని మన్నెవారిపల్లి నల్లవాగు వద్ద భౌగోళిక పరిస్థితులను సర్వే చేస్తున్న అధికారులు

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులకు మళ్లీ సర్వే

మన్నెవారిపల్లి నుంచి చేపట్టేలా చర్యలు

అచ్చంపేట రూరల్, జూన్ 20 : ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులకు మళ్లీ సర్వే మొదలైంది. సొరంగం పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం కసరత్తు ప్రారంభించింది. సొరంగం పొడవు 43.93 కిలోమీటర్లు కాగా.. అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని ఇన్‌లెట్ వైపు నుంచి 13.93 కిలోమీటర్లు పనులు పూర్తవగా.. అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వద్ద అవుట్‌లెట్ 20.43 కిలోమీటర్ల మేర పూర్తయింది. రెండు వైపులా 9.53 కిలోమీటర్ల మేర టన్నెల్ తవ్వాల్సి ఉన్నది. కాగా దోమలపెంట వద్ద సొరంగంలో పనులు చేస్తుండగా.. ఫిబ్రవరి 22న పైకప్పు కూలి 8 మంది మృతి చెందారు. వీరిలో ఇద్దరు మృతదేహాలను వెలికితీయగా.. మిగితా వారి ఆచూకీ లభించలేదు. తర్వాత పనులు చేపడుతారా? నిలిపివేస్తారా? అన్న ప్రశ్నలు వ్యక్తమయ్యాయి. సొరంగం ఉన్న భూమి పైభాగాన్ని.. లోపలి భాగంలో భూ పరిస్థితులను తెలుసుకోవడానికి.. నల్లవాగు, మల్లెలతీర్థం, శ్రీశైలం మిగులు జలాలు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో భవిష్యత్‌లో ఎదురయ్యే ఇబ్బందులను అంచనా వేయడానికి ఎన్‌జీఆర్‌ఐ నిపుణులు తివారి ఆధ్వర్యంలో డెన్మార్క్ నుంచి అత్యాధునిక పరికరాలను తీసుకొచ్చారు. ఈ క్రమంలో ప్రత్యేక వైమానిక దళ హెలికాప్టర్ ఆధారంగా సర్వే పనులు చేపట్టనున్నట్టు సమాచారం. టన్నెళ్లపై అనుభవమున్న అధికారులను నియమించేందుకు ఆర్మీ సహకారం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర రక్షణ శాఖకు లెటర్ రాయగా.. అంగీకారం తెలుపుతూ కల్నల్ పరీక్షిత్ మెహ్రా, హర్‌పాల్ సింగ్‌ను ఎంపిక చేసింది. వీరు రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లనున్నారు.

ఈ నెల 27న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | PRISM మాల్ - గచ్చిబౌలి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | ఎంక్యూబ్ - అత్తాపూర్
ఆర్.కె - బంజారాహిల్స్ | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | ఎఎంబి - గచ్చిబౌలి | ఏషియన్‌రాఖిక - కాప్రా
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మంత్రామాల్ - అత్తాపూర్ | మిరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | సుధ - శాలిబండ | మిరజ్ సినిమాస్ - ఐడీఎల్ | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
వీఐఆర్ - మూసారంబాగ్ | టివిఎస్‌ఆర్ - కొంపల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
ప్రిస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | ఐనాక్స్ - బంజారాహిల్స్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | వీనీమార్ట్ - ఆర్.సి.పురం
ఐకాన్ - హైటెక్ సిటీ | పత్వనెక్లిస్ మాల్ - కవాడీగూడ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | జెపి ఎ/సి - చందానగర్
ATRIUM మాల్ - గచ్చిబౌలి | అశోక ఎ/సి - వై.జంక్షన్ | మీరజ్ సినిమాస్ - అమీర్‌పేట్ | మరియు మీ అభిమాన థియేటర్లలో..

ASIAN Paradise CINEMAS
PRIDE OF KARIMNAGAR
SCHEDULE FOR TODAY

TIMINGS : 11:15 AM, 2:45 PM, 6:15,9:45
TICKET PRICE: ₹110/₹200/₹250

TIMINGS : 2:30 PM, 6:30,9:50
TICKET PRICE: ₹110/₹200/₹250

Scratch & Win ASIAN CINEMA FEST
WIN A SCRATCH CARD WITH A GUARANTEED PRIZE!
ENJOY A COMPLIMENTARY CHOCOLATE WITH EVERY KUBERAA TICKET YOU BOOK FROM 20TH JUNE TO 27TH JUNE!
BOOK YOUR TICKETS ONLY ON book my show

UNANIMOUS MEGA BLOCK BUSTER



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.30,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ -కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | ఏషియన్ సూపర్ - బాలాపూర్ 11.00,2.15,6.00,9.15
తారాకరామ - కాచిగూడ 2.15,9.00 | కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.30,6.15,9.45
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,9.00 | అలంకార్-లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
ఏషియన్ జ్యోతి -ఆర్.సి.పురం 10.45,2.15,5.45,9.15 | ముకుంద్ -మేడ్చల్ 10.45.2.15.5.45.9.15

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.00,9.15,10.30,12.20,1.00,3.40,4.00,7.00,7.20,7.45,10.25,10.40
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.35,1.15,4.20,7.20,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.30,12.30,4.05,4.35,7.35,11.10
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.25,10.45,1.05,4.20,7.20,10.40,11.00
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 9.20,10.25,12.30,1.00,4.10,6.50,7.25,10.15,11.05
PVR సలేరియా - పంజాగుట్ట 9.30,11.00,1.10,3.30,7.00,7.20,10.40,11.00
PVR వీవిఆర్ - ఎర్రమంజిల్ 9.25,10.35,1.05,4.05,7.20,10.40,11.00
PVR వీవిఆర్ - మూసారంబాగ్ 9.30,11.00,12.50,4.10,7.15,10.35,10.55
PVR ప్రిస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.25,1.20,4.05,7.25,11.05
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 9.20,1.00,4.10,7.25,10.40,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.35,1.15,3.35,7.15,10.55
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 9.40,1.20,3.40,7.25,11.05
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 9.20,11.00,12.45,4.05,7.20,11.05 PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 9.20,12.50,1.50,4.50,7.30,10.45PM
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 9.20,10.00,12.50,1.55,4.05,7.25,11.10PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 9.10,10.00,12.20,2.20,4.05,7.30,11.15 PM
Cinepolis సుధ - శాలిబండ 10.00,12.30,4.10,7.00,7.30,11.20 PM
Cinepolis టివిఎన్‌ఆర్ - కొంపల్లి 9.10,10.00,10.30,12.20,4.05,6.50,7.10,7.30,10.35,11.10 PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 9.20,10.20,12.55,4.30,7.10,10.10,10.50 PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 9.35,10.00,12.45,3.40,7.10,7.20,10.40,11.00, తమిళ్: 7.00,10.40
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 9.20,12.55,3.55,7.00,10.40
INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడీగూడ 9.25,1.00,4.15,6.40,7.10,10.20,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 9.25,10.00,1.05,4.00,7.10,10.20,10.50
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.00,11.00,12.10,1.00,2.45,3.50,5.30,6.30,7.30,9.15,10.15,11.10
AMB ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 8.45,12.00,12.15,3.30,3.35,6.50,7.00,10.20,10.25
AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.15,9.25,9.35,9.45,11.55,12.35,3.25,3.40,3.50,6.40,6.55,7.10,10.15,10.25
MIRAJ మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,12.30,4.00,7.30,11.00
MIRAJ మీరజ్ సినిమాస్ - ఐడీఎల్ 10.40,2.20,4.40,6.00,9.40,10.40
MIRAJ మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.40,2.20,4.30,6.00,9.40,10.40
MIRAJ రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.30,4.20,7.25,11.00
MIRAJ లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.30,4.20,7.25,11.00
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 8.45,9.00,12.30,3.45,6.15,7.15,10.30 PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.45,9.00,9.30,12.30,3.45,7.15,10.30 హిందీ: 6.30 PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 9.30,9.55,12.00,1.00,3.30,3.50,4.20,7.00,7.10,7.25,10.30,10.50
ASIAN పీవీ స్క్వేర్ - ఉప్పల్ 9.35,9.55,12.00,12.15,1.00,3.30,3.45,4.15,7.00,7.15,7.25,10.25,10.35,10.45 PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 9.35,9.55,12.00,1.00,1.20,3.30,7.00,7.10,7.25,10.25,10.35 PM
GPK జిపిఆర్ - కూకట్‌పల్లి 9.00,12.30,4.00,7.30,11.00
ASIAN ఏషియన్‌రాఖిక - కాప్రా 9.20,12.30,1.15,3.45,4.00,7.15,7.30,10.55
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 9.30,9.55,11.45,1.00,3.15,4.00,4.20,6.45,7.25,9.45,10.15,10.50
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 10.40,2.20,6.00,9.40
ASIAN శివగంగ - బిల్‌సుఖ్‌నగర్ 10.45,11.00,2.15,5.45,6.15,9.15PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 9.25,10.20,12.50,1.35,4.15,4.35,7.40,7.45,11.10,11.15,11.15
షా కాంప్లెక్స్ - చింతల్ 10.45,11.00,2.30,6.00,6.15,9.30 PM
టివోలి - సికింద్రాబాద్ 8.30,12.00,3.30,7.10,10.50 PM
MAYURI విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 10.30,2.15,4.00,7.00,10.40 PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 9.35,9.55,12.15,12.35,1.00,3.40,4.00,4.15,7.05,7.25,7.30,10.30,10.35,1.50
జెపి ఎ/సి - చందానగర్ 9.30,1.00,4.15,7.25,10.35

వెంకటరమణ పద్మావతి-కాచిగూడ 11.00AM,6.00PM | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 10.45,2.30,6.15,10.00
సాయిరంగ 70-మియాపూర్ 11.00,2.30,6.00,9.30 | శ్రీరాములు 70 - మూసాపేట్ 7.15,11.00,2.30,6.30,10.00
బిఆర్ హైటెక్ 70 -మాదాపూర్ 10.30.2.15.6.00.9.45 | గోకుల్ 70 - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30
మైత్రి విమల్ 70 -బాలానగర్11.10,2.55,6.45,10.30 | మహాలక్ష్మి కాంప్లెక్స్ -శాత్రపేట 11.00,2.30,6.15,10.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.00,9.30 | శ్రీరమణ 70- అంబర్‌పేట్ 10.45,2.15,5.45,9.15
భుంజంగ 70 -జీడిమెట్ల 11.00